# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

మణిపు
నాట్యా

16.12.'59.2

SARASWATA NIKETANAMU VETAPALEM



...వ్వాయిలు తో మిద్దింటికి వస్తుందిట మన ఫ్లోరికి టపాబంట్రోతు అవి లెటర్సు అవీ పట్టుకు బయల్దేరేసరికి—"

"భలే ఏమిటే అపోకిరీ మాటలూ నువ్వూను, నాన్నతో చెబుతా" అంది భానుమతి.

"మిగతా దికూడా విసేసి అంతా ఒకసారి చెప్పెయ్యి—ఏం. వాడు బయల్దేరేసరికి పదిన్నరట. తరవాత దారిలో ఓ కప్పు కాఫీ తాగి కొట్టుక్కెళ్ళేసరికి పదిమున్నావుప్పావు అంచేత పాప నిన్ను కాలేజీకి సెలవు పెట్టి—అబ్బా—గోడనొక్కి ప్రాపేం–సెలవుపెట్టి గుమ్మంలో కూచోమన్నాడు—ఈ సావిట్లో నేట—వరండాలో అయితే నీమీద ఎండపడి అతని బుగ్గలు కందిపోతాయట—అమ్మో! అమ్మో! ఇటు చూడు ఇది నన్ను రక్క—పుట్టినరోజు కానుక పంపిస్తున్నాట్ట. నువ్వు తప్పకుండా టపావేళకి ఇంటిదగ్గర ఉండాలని చెప్పమన్నాడు నాకేం" అంది ఇందిర.

పావుగంట తరవాత ఇల్లంతా రాజకీయ పార్టీల లోపాయకారీ మీటింగులా గంద్రగోళం అయిపోయింది. అందరూ తలో రకంగా ఊహాగానసభలు చేసేస్తున్నారు—కానుక ఏమైవుంటుందీ అని.

"కొంపదీసి తనే తలుదిగిరాడుకదా—" అన్నాడు గృహయజమాని ఇల్లాలి కేసి ఓరకంగా ఓరకంట చూసి.

భానుమతి,పండడి ఇవతలకు జరిగి మెల్లిగా అవతలకు జారుకుని తనగదిలోకివెళ్ళి పడుకుని శేసిపిల్లలా ఏడ్చేసింది. ఇంట్లోజనం సభ చాలించారు.

* * *

"రేపు సెలవుపెట్టవే అమ్మాయి నీ పుట్టిన రోజుగదా" అని డిసెంబరు 13వ అమ్మయ్యకేగా ధైర్యం చెప్పినమీదట భానుమతి సిగ్గుతగ్గించుకుని తమాయించుకు సరేననబోయి మానేసింది.

ఆయన పుట్టినరోజు కానుక అన్నారు గాని ఏ పుట్టినరోజుకో తెలీలేదు తను పుట్టిన తేదీ 14, వారిది 15

సాధారణంగా బర్త్‌డే ప్రెజెంట్ అనేది పుట్టినరోజు చేనకుచే పంపిస్తారు; వాళ్ళకి అందరూ ఇసారాఅని సందేహం వచ్చింది. సమాధానం తెలిసినా, సందేహం తీరలేదు. ఖచ్చితంగాఅని దూకింది రాత్రి భోజనాలవేళ

"ఏమోనబ్బా నువ్వు 14న పుడితే అతను 15న పుట్టాడు మరి నీకన్న నీమొగుడే ఓ రోజు చిన్నవాడుగాదా అసలు–చిన్నవాళ్ళు పెద్దవాళ్ళకి—"




## ముఖపత్ర చిత్రం

"నేను నాసంగతి కాదుఅడుగుతా." అంది భానుమతి చిరాగ్గా.

14వ తేదీ ఉదయం 9 వరకూ భానుమతికి సెలవు సమస్య తీరలేదు. మర్నాడు–ఆయన పుట్టినరోజని సెలవుపెడితే ఇంట్లో అంతా ఏడిపించేస్తారు. పెట్టకపోతే–తీరా ఆ రోజే పోస్టువాడొచ్చి పిలిస్తే? 14న సెలవుపెట్టినా ఏమీ రాకపోతే 15న తప్పకుండా పెట్టాలి భానుమతికి చిరాకేసింది ఇంత అస్పష్టంగా కబుర్లుపెడితే ఎలాగ? అని.

9.45 వరకు ఇందిర శాయశక్తులా హైరాణపెట్టి, పడి, కాలేజీకి బయల్దేరి "నువ్వూపద"అంది.

అప్పుడు హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది భానుమతికి–రికార్డుబుక్కు కనబడటంలేదని.

"నేను వెతికిపెడతాను నువ్వెళ్ళు అది దొరక్కపోతేరాను పదిన్నరదాకా చూచి దొరకపోతే లీవు లెటరు ఇచ్చెయ్యి" అంది సాధ్యమైనంత గంభీరంగా

"సభాష్ బ్రైట్ స్టూడెంట్వని ఊరికే అన్నారా నిన్ను" అంటూ బయల్దేరింది ఇందిర.

పదినిముషాలపాటు పరధ్యానంగా కూర్చున్న మీదట ఉలికిపడి లేచింది భానుమతి ఇపుడు జ్ఞాపకం వచ్చింది. పండక్కి వచ్చినపుడు ఆయన తనతో "పుట్టినరోజునాడు నీకో కానుక వస్తుంది. కాలేజీ పిల్లవి అయితే అయ్యావుగాని ఆ రోజున కాళ్ళకు పట్టాలూ, మా అమ్మనడిగి తీసుకుని జడలో నాగరమూ పెట్టుకో తలంటుకుని ఇవాళ మల్లె పెద్ద కుంకుమబొట్టు పెట్టి అలికేసి కాటుకకూడా అందంగా చెరిపేసుకుని రెడీగా ఉండు" అన్నారు. ఆవేళ ఇందిర ఉందిదంతా. లేకపోతే నిన్న దానికి హఠాత్తుగా ఎలా తెలిసిందిది? ఎవరూ అడగలేదు. నీకెవరు చెప్పారే అంటే నేను అన్నా ఈ తీరం రాలేదా అని అదే బుకాయించి పారేసి అల్లరి పెట్టింది.

* * *

"అదేమిటి నీలోనవ్వు నవ్వుకుంటున్నావు ఎవరన్నా నవ్విపోయ్యేరు నవ్వు నాలుగందాల చేటట"

భానుమతి జవాబు చెప్పకుండా, మాట మార్చి అమ్మనడిగి నాగరం తీసుకుంది. పట్టాలు పెట్టుకుంది

పోస్టుమన్ నోరెత్తి పిలవబోయేలోగానే "నేనే" అంటూ అతనిచేతులో ఉన్నది లాక్కొని పరుగెత్తింది భానుమతి

తలుపు వేసి,స్థిమితపడి ఆయాసం తీర్చుకుని నెమ్మదిగా శాస్త్రోక్తంగా కవరు చింపుతూ ఉండగా తల్లిమాట వినబడింది సావిట్లోంచి "నయమే ఇంకా, చిన్నది కాలేజీకిపోబట్టి బతికాం" అని.

కవరు చింపి ఉత్తరం తీసి మడతవిప్పిన తరవాత భానుమతి ఒళ్ళు ఝల్లుమంది పుట్టినరోజు కానుకకి బంగీలేవి రాలేదనీ, వచ్చినది ఉత్తరమనీ అప్పుడే గ్రహించింది సూక్ష్మబుద్ధి కాబట్టి.

అది ఆమెకు లేక లేకవచ్చిన మొదటిలేఖ. అంతకుమునుపు మాటాడ్డమేగాని ఆయన ఉత్తరాలు ఎన్నడూ రాయలేదు–పెళ్ళయి ఏడాదికొచ్చినా.

చదవబోయేముందు చుట్టూఓసారి చూసుకొని, నెమ్మదిగా భయంగా చూపులు మొదటివాక్యంమీద నిలిపింది...

ఆమె చూపు రెండోవాక్యంమీదికి సాగి మూడోపంక్తిలోకి జారిన తరువాత ఆమె చెంపలలో వెలగబోయె కెంపుల కాంతి రంగులలో ఇముడకపోవచ్చు; వాక్యాలలో ఆనుతకపోవచ్చు మనం ఒప్పుకున్నామనినా భానుమతి భర్త నమ్మకం అదే అందుకే చిత్రకారుడు 'బాపు' ఓ క్షణం ముందరే, తొలి వాక్యం చూడగానే తొలి మందహాసం వెలిగే క్షణాన్నే బొమ్మ వేయడానికి శుభముహూర్తంగా ఎన్నుకున్నాడు. ★

## ★ రాజధాని కబుర్లు ★

దుఃఖం నిరంతరం పంచుకు బాధపడే నీటి గొట్టాలు నగరమంతా మీకు కనుపిస్తూనే ఉంటాయ్. బాటసారులు—బాటసారులు అనుకూడదు. రోడ్లు నీళ్ళమయమై పోతున్నప్పుడు, అవి 'బాటలు' ఎలా ఔతాయ్! 'నదీసారులు' కొందరు ఈ నల్లలు బందు చేయాలని యత్నించకపోలేదు కాని, వాటి వల్ల ప్రయోజనం లేకపోయింది.

ఆ వీధుల్లో వాళ్ళు అధికారులకు మహజరు పెట్టుకుందామంటే–ఒకవేళ అధికార్లు వచ్చి ప్రవిధంగా 'బాగు' చేస్తారేమోనని భయం. బాగెంబాగు? బాగు బాగు!

రాజధాని నగరం జనాభా బలిచక్రవర్తి

(65-వ పేజీ చూడండి)